ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 01.03.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. పశ్చిమాసియాలో దాడుల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండి, భద్రతా ఆదేశాలు పాటించాలని మన దేశం సౌదీ అరేబియా, కువైట్, సిరియా, ఇజ్రాయెల్ మొదలైన దేశాలలో ఉన్న భారతీయులకు సూచన జారీ చేసింది.
2. పశ్చిమాసియా దేశాలకు విమానసేవాలను తాత్కాలికగా నిలుపు చేశారు.
3. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు తమిళనాడులో అనేక అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంఖుస్థాపనలు చేస్తారు.
4. ఐసీసీ టీ 20 ప్రపంచ కప్ క్రికెట్ టోర్నమెంట్ నుంచి పాకిస్థాన్ నిష్క్రమించింది. ఈ రోజు జరిగే సూపర్ ఎయిట్ మ్యాచ్ లలో భారత్, వెస్టిండీస్ తో, సౌతాఫ్రికా, జింబాబ్వేతో ఆడతాయి.

--------------------------

**REV. UPDATE US ISRAEL-IRAN WAR**

పశ్చిమాసియాలో దాడుల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండి, భద్రతా ఆదేశాలు పాటించాలని మన దేశం సౌదీ అరేబియా, కువైట్, syria, ఇజ్రాయెల్ మొదలైన దేశాలలో ఉన్న భారతీయులకు సూచన జారీ చేసింది. అమెరికా ఇజ్రాయెల్ నిన్న ఇరాన్‌పై సంయుక్తంగా దాడులు ప్రారంభించాయి. దీంతో పశ్చిమ ఆసియాలో ఉద్రిక్తతలు మరింతగా పెరిగాయి. ఇదిలా ఉండగా అమెరికా-ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణించారని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఖమేనీ మరణం ఇరాన్ ప్రజలు తమ దేశాన్ని తిరిగి దక్కించుకోవడానికి లభించిన అతిపెద్ద అవకాశమని ట్రంప్

సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు. అలాగే, ఈ భారీ లక్ష్యిత బాంబింగ్ దాడులు వారం లేదా అంతకంటే ఎక్కువ కాలం కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు. ఇరాన్ సైనిక ప్రభుత్వ స్థావరాలను లక్ష్యంగా చేసుకుని అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా నిర్వహించిన వైమానిక దాడుల్లో ఖమేనీ మరణించినట్లు వార్తలు వెలువడ్డాయి. ఖమేనీ మృతదేహం లభ్యమైందని ఇజ్రాయెల్ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. నిన్న ఉదయం ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో 86 ఏళ్ల ఖమేనీ మరణించినట్లు సంకేతాలు లభించేయని ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెన్యామిన్ నెతన్యాహు అంతకుముందు టెలివిజన్ ప్రసంగంలో పేర్కొన్నారు. అయితే, ఖమేనీ మృతిపై ఇరాన్ నుండి ఇప్పటివరకు ఎటువంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

సౌదీ అరేబియాలోని భారత దౌత్య కార్యాలయం, సౌదీ అరేబియా రాజ్యంలోని అన్ని భారత పౌరులకు జాగ్రత్తగా ఉండాలని, ఆ ప్రాంతంలో అమలులో ఉన్న భద్రతా మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని సూచించింది. కువైట్‌లోని భారత దౌత్య కార్యాలయం కూడా ఆ ప్రాంతంలోని ప్రస్తుత భద్రతా పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, కువైట్‌లో ఉన్న భారత పౌరులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. కువైట్ రాయబార కార్యాలయంలో ఒక హెల్ప్లైన్ ప్రారంభించారు.పశ్చిమాసియా ప్రాంతంలో పరిస్తితి దృష్ట్యా సిరియా రాజధాని Damascusలోభారత రాయబార కార్యాలయం అనవసరపు ప్రయాణాలు జరపవద్దని, అప్రమత్తంగా ఉంది అన్ని జాగ్రత్తలు వహించాలని ఆదేశించింది. ఇజ్రాయెల్ లో తాత్కాలికంగా ఉన్న భారతీయ పౌరులందరూ భారత దౌత్య కార్యాలయం జారీ చేసిన సూచనలు పాటించాలని, సహాయం అవసరమైతే దౌత్య కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించింది.

**NSD**

------------------------

**AIR INDIA- FLIGHTS**

పశ్చిమ ఆసియాలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా, ఎయిర్ ఇండియా ఆ ప్రాంతంలోని గమ్యస్థానాలకు వెళ్లే అన్ని విమానాలను ఈరోజు రాత్రి 11:59 గంటల వరకు రద్దు చేసింది.

తాము పరిస్థితులను నిశితంగా గమనిస్తున్నామని, సంబంధిత అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటున్నామని ఎయిర్ ఇండియా తన సూచనలో పేర్కొంది. ప్రయాణికులు, సిబ్బంది, విమానాల భద్రతే తమకు అత్యంత ప్రాధాన్యత అని, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అవసరమైన నిర్ణయాలు తీసుకుంటామని తెలిపింది. ప్రభావితమైన ప్రయాణికులకు సమాచారం అందిస్తున్నామని, రీ-బుకింగ్ రీఫండ్‌లతో సహా అవసరమైన అన్ని సహాయక చర్యలను తమ బృందాలు చేపడుతున్నాయని సంస్థ వెల్లడించింది. మరిన్ని వివరాల కోసం ప్రయాణికులు కాల్ సెంటర్ నంబర్లు +91 1169329333, +91 1169329999 సంప్రదించవచ్చు లేదా వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు. ఈరోజు షెడ్యూల్ చేసిన 28 అంతర్జాతీయ విమానాలను కూడా రద్దు చేసినట్లు ఎయిర్ ఇండియా తెలిపింది. ఇందులో ఢిల్లీ ముంబై నుండి లండన్ హీత్రూ, అమృత్‌సర్ నుండి లండన్ గాట్విక్, ఢిల్లీ, ముంబై నుండి న్యూయార్క్‌కు వెళ్లే విమానాలు ఉన్నాయి. వీటితో పాటు ముంబై-నెవార్క్, ఢిల్లీ-చికాగో, ఢిల్లీ-టొరంటో, ఢిల్లీ-ఫ్రాంక్‌ఫర్ట్, ముంబై-ఫ్రాంక్‌ఫర్ట్ ఢిల్లీ-పారిస్ విమానాలు కూడా రద్దు చేశారు.

**NSD**

-----------------------

**JAISHANKAR-GULF FMs**

పశ్చిమ ఆసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతల మధ్య, విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ నిన్న పలు గల్ఫ్ దేశాల విదేశాంగ మంత్రులతో చర్చలు జరిపారు. చర్చలు దౌత్యం ద్వారా ఉద్రిక్తతలను తగ్గించాల్సిన అవసరాన్ని ఆయన చెప్పారు. **యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (UAE)** విదేశాంగ మంత్రి షేక్ అబ్దుల్లా బిన్ జాయెద్ అల్-నహ్యాన్‌తో జైశంకర్ మాట్లాడారు. ప్రాంతీయ పరిస్థితుల పట్ల భారత్ ఆందోళన చెందుతోందని, అక్కడ ఉన్న భారతీయ సమాజం సంక్షేమం పట్ల యూఏఈ చూపుతున్న నిబద్ధతను ఆయన అభినందించారు. సౌదీ అరేబియా విదేశాంగ మంత్రి ప్రిన్స్ ఫైసల్ బిన్ ఫర్హాన్‌తో, ఖతార్ ప్రధాన మంత్రి విదేశాంగ మంత్రి షేక్ మహమ్మద్ బిన్ అబ్దుల్రహ్మాన్ బిన్ జాసిమ్ అల్ థానీతో, బహ్రెయిన్ విదేశాంగ మంత్రి డాక్టర్ అబ్దుల్లతీఫ్

బిన్ రషీద్ అల్ జయానీతో, కువైట్ విదేశాంగ మంత్రి షేక్ జర్రా జాబర్ అల్-అహ్మద్ అల్-సబాతో మాట్లాడి తాజా పరిస్థితులను సమీక్షించారు.

**NSD**

------------------------

**UNSC MEETING**

ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడులను ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ **ఆంటోనియో గుటెర్రెస్** తీవ్రంగా ఖండించారు. ప్రాంతీయంగా  ప్రపంచవ్యాప్తంగా తలెత్తే భారీ యుద్ధ ముప్పును నివారించేందుకు తక్షణమే చర్చల ప్రక్రియను ప్రారంభించాలని ఆయన పిలుపునిచ్చారు. **అంతర్జాతీయ చట్టాల ఉల్లంఘన:** అమెరికా, ఇజ్రాయెల్ దాడులు united nations చార్టర్ సహా అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించాయని గుటెర్రెస్ పేర్కొన్నారు. అదే సమయంలో, ఇరాన్ జరిపిన ప్రతీకార దాడులను కూడా ఆయన ఖండించారు.

**NSD**

------------------------

**REV. PM - TN/PUDUCHERRY**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు తమిళనాడు పుదుచ్చేరిలలో **7,100 కోట్ల రూపాయల** విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. నిన్న రాజస్థాన్, గుజరాత్ పర్యటనలు ముగించుకున్న ప్రధాని, నిన్న రాత్రి చెన్నై చేరుకున్నారు. పుదుచ్చేరిలో ఈ ఉదయం ప్రధాని మోదీ **2,700 కోట్ల రూపాయలకు** పైగా విలువైన వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఈ సందర్భంగా ఆయన బహిరంగ సభను ఉద్దేశించి ప్రసంగిస్తారు. కేంద్రపాలిత ప్రాంతంలో మౌలిక సదుపాయాలు, పట్టణ సేవలు, పారిశ్రామిక వృద్ధి, విద్య ఆరోగ్య రంగాలను బలోపేతం చేసేందుకు **1,142.23 కోట్ల రూపాయల** విలువైన 19 ప్రాజెక్టులను ఆయన ప్రారంభిస్తారు. 'పీఎం ఈ-బస్ సేవా' కింద ఈ-బస్సుల ప్రారంభం, స్మార్ట్ సిటీ మిషన్ కింద ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్,

ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు గృహ నిర్మాణం మురుగునీటి పారుదల ప్రాజెక్టులు ఇందులో ఉన్నాయి. 750 ఎకరాల కరసూర్-సెదరాపేట్ పారిశ్రామిక ఎస్టేట్‌ను జాతికి అంకితం చేస్తారు. మరో **1,571 కోట్ల రూపాయల** విలువైన 74 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నారు. వీటిలో గ్రామీణ రహదారులు, వారసత్వ పట్టణ అభివృద్ధి విద్యుత్ రంగ ప్రాజెక్టులు ఉన్నాయి. శ్రీ అరవిందో 150వ జయంతిని పురస్కరించుకుని ఆరోవిల్లేలో **'గ్లోబల్ స్పిరిచువాలిటీ మహోత్సవ్ 2026'**ను ప్రధాని ప్రారంభిస్తారు. అనంతరం ఆయన మదురైకి వెడతారు. ప్రధానమంత్రి పర్యటన దృష్ట్యా పుదుచ్చేరిలో 3,000 మంది పోలీసులతో భారీ భద్రత ఏర్పాటు చేశారు.

మధ్యాహ్నం మదురై చేరుకోనున్న మోదీ అక్కడ **4,400 కోట్ల రూపాయల** విలువైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ప్రారంభిస్తారు. తమిళనాడులో బ్రాడ్‌కాస్టింగ్ సేవలను బలోపేతం చేస్తూ కుంభకోణం, యెర్కాడ్ వెల్లూరులలో మూడు కొత్త **ఆకాశవాణి FM రిలే ట్రాన్స్‌మిటర్లను** ప్రధాని ప్రారంభిస్తారు. మదురైలోని ప్రసిద్ధ **అరుల్మిగు సుబ్రమణ్యస్వామి ఆలయం (తిరుప్పరంకుండ్రం)** లో ప్రధానమంత్రి పూజలు నిర్వహిస్తారు. అనంతరం ఎన్డీయే (NDA) భారీ బహిరంగ సభలో ప్రసంగిస్తారు.

**NSD**

------------------------

**REV. PM-GUJARAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ నిన్న గుజరాత్‌లోని సనంద్ లో మైక్రాన్ సెమీకండక్టర్ టెక్నాలజీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన సెమీకండక్టర్ అసెంబ్లీ, టెస్ట్ అండ్ ప్యాకేజింగ్ (ATMP) వ్యవస్థను ప్రారంభించారు. సనంద్ ATMP కేంద్రం నుంచి భారతదేశంలో తయారైన తొలి సెమీకండక్టర్ మెమరీ మాడ్యూల్‌ల వాణిజ్య ఉత్పత్తి, రవాణా దీనితో ప్రారంభమైంది. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడుతూ... భారత్‌లో నిర్వహించిన ఇండియా AI ఇంపాక్ట్ సమ్మిట్ ద్వారా ప్రపంచానికి భారత్ లో కృత్రిమ మేధస్సు సామర్థ్యాన్ని పరిచయం చేశామని

అన్నారు. గత శతాబ్దం చమురు ఆధారంగా నడిచిందని, కానీ ఈ శతాబ్దాన్ని మైక్రోచిప్‌లు నియంత్రిస్తాయని ఆయన అన్నారు.

**S/B – PM MODI**

**NSD**

------------------------

**ICC T20 WORLD CUP**

ICC T20 WORLD CUP లో నిన్న రాత్రి పల్లెకెలెలో జరిగిన సూపర్ ఎయిట్స్ గ్రూప్-2 మ్యాచ్‌లో శ్రీలంకపై ఐదు పరుగుల తేడాతో విజయం సాధించినప్పటికీ, **పాకిస్థాన్** టోర్నమెంట్ నుండి నిష్క్రమించింది. పాకిస్థాన్ న్యూజిలాండ్ రెండూ మూడు పాయింట్లతో సమానంగా నిలిచాయి. అయితే, మెరుగైన **నెట్ రన్ రేట్** కారణంగా న్యూజిలాండ్ సెమీఫైనల్‌కు అర్హత సాధించగా, పాకిస్థాన్ నిష్క్రమించగా శ్రీలంక ఇప్పటికే టోర్నీలో కొనసాగే అవకాశం కోల్పోయింది. సూపర్ ఎయిట్స్‌లో ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ గెలిచిన ఇంగ్లాండ్ ఇప్పటికే సెమీఫైనల్‌లో తన స్థానాన్ని ఖాయం చేసుకుంది. ఈరోజు ఈడెన్ గార్డెన్స్‌లో రాత్రి 7 గంటలకు (IST) జరిగే తమ చివరి సూపర్ ఎయిట్స్ పోరులో **భారత్, వెస్టిండీస్‌**తో తలపడనుంది. ఈ మ్యాచ్ ఫలితమే టోర్నమెంట్‌లో భారత్ భవితవ్యాన్ని నిర్ణయించనుంది. గ్రూప్-1లో భాగంగా మధ్యాహ్నం 3 గంటలకు (IST) అరుణ్ జైట్లీ స్టేడియంలో **దక్షిణాఫ్రికా, జింబాబ్వే** తలపడనున్నాయి. **సెమీఫైనల్స్** ఈ నెల 4 5వ తేదీలలో జరుగుతాయి. **ఫైనల్ మ్యాచ్** మార్చి 8వ తేదీన జరుగుతుంది.

**NSD**

------------------------

**PM - TN/PUDUCHERRY**

Prime Minister Narendra Modi will launch multiple development projects worth 7 thousand 100 crore rupees in Tamil Nadu and Puducherry today.

Prime Minister reached Channai last night after his visit to Rajasthan and Gujarat yesterday.

In Puducherry, Mr Modi will inaugurate, dedicate to the nation and lay the foundation stone of various development projects worth over two thousand 700 crore rupees this morning. He will also address the gathering on the occasion.

After Puducherry, Prime Minister will travel to Madurai in Tamil Nadu in the afternoon. In Madurai, Mr Modi will inaugurate, dedicate to the nation and lay the foundation stone of infrastructure projects worth over four thousand 400 crore rupees. To further strengthen broadcasting services in Tamil Nadu, Prime Minister will inaugurate three new Akashvani FM relay transmitters at Kumbakonam, Yercaud and Vellore. These transmitters will expand regional coverage, ensure uninterrupted FM broadcasting and enhance access to public broadcasting services across multiple districts of the State. Prime Minister will also address a rally of the NDA in Madurai. Mr Modi is also scheduled perform darshan and pooja at Arulmigu Subramaniyaswamy Temple, Tirupparankundram in Madurai.

**SHUKLA MP-I 01.03.2026**

**INDIA SYRIA ADVISORY**

In view of the current regional situation, the Indian Embassy in Damascus has advised all Indian nationals in Syria to avoid unnecessary travel, take due care, remain vigilant, and follow safety guidelines and advisories as and when issued by the Embassy and the Syrian Authorities. The Embassy in a statement informed for any emergency query, Indian nationals in Syria can contact over Mobile No: +963-993385973, the Embassy's Website and Email- cons.damascus@mea.gov.in.

**CB/BHANU/ANAND/0538**

**SHUKLA MP-I 01.03.2026**

**INDIA ISRAEL ADVISORY**

Indian Embassy in Israel has urged the Indian nationals who are temporarily in Israel to follow the advisory issued earlier and register with the Embassy at the link **www.indembassyisrael.gov.in/indian_national_reg** to facilitate timely assistance and communication in the prevailing situation in the region. In a social media post, the Embassy informed that it remains in

close contact with the Indian community in Israel, including tourists, short-term business visitors and media persons, who are currently in the country and are affected by the prevailing situation.

**CB/BHANU/ANAND/0517**

**SHUKLA MP-I 01.03.2026**

**AIR INDIA- FLIGHTS**

In view of the current situation in the West Asia, Air India has cancelled all flights to destinations in the region until 11.59 PM today. In its advisory, Air India said, it is closely monitoring developments and remain in continuous coordination with the relevant authorities. It said, the safety and security of passengers, crew and aircraft remain its highest priority and will continue to assess the situation and take appropriate operational decisions as necessary. It added that affected passengers are being informed, and its teams are providing all required assistance to the passengers, including re-booking and refunds. For further information, passengers can contact the Call Centre at +91 1169329333 and +91 1169329999 or can visit its website.

In a further advisory, Air India said that as part of its ongoing assessment, it has cancelled 28 international flights scheduled for today. The affected flights include services from Delhi and Mumbai to London Heathrow, Amritsar to London Gatwick, and Delhi and Mumbai to New York. Other cancellations include Mumbai-Newark, Delhi-Chicago, Delhi-Toronto, Delhi-Frankfurt, Mumbai-Frankfurt, and Delhi-Paris.

Passengers are advised to check with the airline for rebooking options and further details.

**CB/Anand/CB/PTI/AIR INDIA X/0440**

**SHUKLA MP-I 01.03.2026**

**JAISHANKAR-GULF FMs**

External Affairs Minister Dr. S. Jaishankar held talks with his counterparts from several Gulf countries yesterday amid rising tensions in the region, stressing the need for de-escalation through dialogue and diplomacy.

Dr S Jaishankar discussed the evolving situation in the Gulf with UAE Foreign Minister Sheikh Abdullah Bin Zayed Al-Nahyan. In a social media post, Dr Jaishankar said India is concerned with the escalating situation.

He appreciated his UAE counterpart's commitment to the welfare of the Indian community.

Dr. Jaishankar said he spoke with Saudi Arabia's Foreign Minister Prince Faisal bin Farhan, discussing the ongoing situation in the Gulf. He stressed India's interest in regional peace and the safety of the Indian community.

The External Affairs Minister also called Qatar Prime Minister and Foreign Minister Sheikh Mohammed bin Abdulrahman bin Jassim Al Thani last evening. He was apprised of the situation in Qatar. Dr Jaishankar said he values his assurance on the well-being of the Indian community.

Dr Jaishankar also exchanged views with Foreign Minister of Bahrain Dr. Abdullatif bin Rashid Al Zayani on the turn of events in the region. He said the escalating developments are clearly a matter of concern. He added that he was assured that Bahrain Government would take all measures to keep the Indian community safe.

The External Affairs Minister also spoke with his Kuwait counterpart Sheikh Jarrah Jaber Al-Ahmad Al-Sabah and was briefed on the latest situation in Kuwait. Dr Jaishankar underlined India's concern at the escalation. He said he valued the Kuwait Foreign Minister's reassurance for the welfare of the Indian community.

**CB/Suparna/Mail/BAIG/MEA/0436**

**SHUKLA MP-II 01.03.2026**

**ICC T20 WORLD CUP**

In the ICC Men's T20 Cricket World Cup, Pakistan have been knocked out despite a five-run win over Sri Lanka in their Super Eights Group 2 match at Pallekele last night.

Put into first, Pakistan posted 212 for eight in 20 overs, riding on Sahibzada Farhan's 100 and opening partner Fakhar Zaman's 84.

In reply, Sri Lanka fought hard but finished at 207 for six in 20 overs, with captain Dasun Shanaka remaining unbeaten on 76.

Despite the win, Pakistan failed to reach the semifinals, as they and New Zealand finished on three points, but New Zealand advanced to the last four from Group Two on a superior net run rate. Sri Lanka had already been eliminated from semifinal contention. England have already secured a place in the semifinals after winning all three of their Super Eights matches.

Today, India will face West Indies in their final Super Eights clash at

Eden Gardens at 7 PM IST. The result will determine India's fate in the tournament.

In another Super Eights Group One match, South Africa will take on Zimbabwe at Arun Jaitley Stadium at 3 PM IST.

Semifinals of the T20 World Cup are scheduled on 4th and 5th of this month, while the final will be played on 8th of March.

**CB/BAIG/CB/PTI/NET/0506**